## వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



ప్రగతినగర్‌ చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న సైబరాబాద్‌ సీపీ అవినాష్‌ మహంతి

**మూసాపేట:** కూకట్‌పల్లి ఐడీఎల్‌ చెరువు, ప్రగతినగర్‌ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను సైబరాబాద్‌ సీపీ అవినాష్‌ మహంతి ఆదివారం పరిశీలించారు. ట్రాఫిక్‌ ఇబ్బందుల్లేకుండా చూడాలని, అలాగే చెరువు పైకి వచ్చిన వినాయక విగ్రహాలను వెంటనే నిమజ్జనం చేసేలా చూడాలని పోలీసు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీసీపీ సురేశ్‌, అసిస్టెంట్‌ డీసీపీ సత్యనారాయణ, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు, కూకట్‌పల్లి సీఐ ముత్తు, ఎస్‌ఐ రామకృష్ణ, మున్సిపల్‌ డీఈ ఆనంద్‌, ఏఈ శ్రీనివాస్‌, కేపీహెచ్‌బీ లా అండ్‌ ఆర్డర్‌, ట్రాఫిక్‌ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ది సిటిజన్‌ కో-ఆపరేటివ్‌ సొసైటీ సర్వసభ్య సమావేశం



సమావేశంలో సొసైటీ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు

**కూకట్‌పల్లి:** కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్‌ఆర్‌ గార్డెన్స్‌లో ది సిటిజన్‌ కో-ఆపరేటివ్‌ సొసైటీ 27వ సాధారణ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. సొసైటీ చైర్మన్లు ఎంఎస్‌ఆర్‌వీ ప్రసాద్‌, పీఆర్‌వీపీఎస్‌ రాజు, పాలకవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ. 3,922.76 కోట్ల లావాదేవీలు జరిగాయన్నారు. ఇందులో రూ. 2081.96 కోట్లు డిపాజిట్లు, రూ. 1,840.80 కోట్ల లోన్లు, అడ్వాన్స్‌గా అందించామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 18 శాతం డివిడెండ్‌ ప్రకటించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎండా వెంకట సుబ్బయ్య, వైస్‌ చైర్మన్‌ వైఎస్‌ఆర్‌ మూర్తి, డైరెక్టర్లు జీపీ రావు, ఏ కోటేశ్వరరావు, జే సత్యనారాయణ, ఏ సోమలింగం గౌడ్‌, ఎం శ్రీనివాసులు, బీ ప్రభాకర్‌ రావు, ఆయా బ్రాంచ్‌ల అధికారులు, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద పూజల్లో ఎంపీ ఈటల రాజేందర్‌, ఎమ్మెల్యే మాధవరం



గాంధీ హైట్స్‌ పూజల్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తదితరులు



కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని అశోక్‌ వన్‌ మాల్‌లో..

# కొలువుదీరిన గణనాథులు

* నియోజకవర్గవ్యాప్తంగా నవరాత్రులు షురూ * ప్రత్యేక పూజలు, అన్నదానాలు



వీటీం శ్రీ వరసిద్ధి వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో..

కూకట్‌పల్లి నియోజకవర్గవ్యాప్తంగా గణేశ్‌ నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. కాలనీలు, బస్తీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో తీరొక్క రూపాల్లోని గణనాథులను ప్రతిష్ఠించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ పలువురు కార్పొరేటర్లు, పలు పార్టీల నాయకులు వేర్వేరు చోట్ల వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ప్రసాదం, అన్నదానాల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ గణేశుడి చల్లని దీవెనలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

– కూకట్‌పల్లి, జోన్‌ బృందం



కూకట్‌పల్లిలో టీ20 వరల్డ్‌ కప్‌ ఆకారంలో..



మూసాపేట సాయినగర్‌లో ..



బాలాజీనగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్‌ గౌడ్‌, తదితరులు



ఆల్విన్‌కాలనీ సాయినగర్‌ వెస్ట్‌లో ..



మూసాపేట నవయువక యూత్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో..



ఫిరోజ్‌గూడ వైడబ్ల్యూపీ కమిటీ ఆధ్వర్యంలో..



భరత్‌నగర్‌ కాలనీలో ..



మోతీనగర్‌ కమ్యూనిటీ హాల్‌లో ఎంసీహెచ్‌ఎస్‌ ఆధ్వర్యంలో..



రామారావు నగర్‌ గణేశ్‌యూత్‌ ఆధ్వర్యంలో..



శ్రీ స్వామి వివేకానందనగర్‌ సేవా సమితి ఆధ్వర్యంలో..

## రాష్ట్రపతి శౌర్య పతక గ్రహీతకు సన్మానం



హెడ్‌ కానిస్టేబుల్‌ను సన్మానించిన ఎమ్మెల్యేలు కృష్ణారావు, గాంధీ, కార్పొరేటర్‌

**ఆల్విన్‌కాలనీ:** భగవాన్‌ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత భగవాన్‌ ఆధ్వర్యంలో వివేకానందనగర్‌ డివిజన్‌ పరిధిలోని వడ్డేపల్లి ఎన్‌క్లేవ్‌లో రాష్ట్రపతి శౌర్య పతకం సాధించిన హెడ్‌ కానిస్టేబుల్‌ చదువు యాదయ్యకు ఆదివారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ, కార్పొరేటర్‌ వెంకటేశ్‌ గౌడ్‌, మాజీ కార్పొరేటర్‌ మాధవరం రంగారావు యాదయ్యను సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవాన్‌ స్వచ్ఛంద సంస్థ అధినేత భగవాన్‌ సమాజహితం కోసం సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు కానిస్టేబుల్‌ యాదయ్యను సన్మానించుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. సర్వారావు నాయుడు, ప్రసాద్‌, పరస పరమేశ్వర్‌రావు, మిర్యాల రాఘవరావు, అరవ రామకృష్ణ, చందు, శ్రీనివాసరావు, ఏవీ రత్నం, పార్థసారథి, డాక్టర్‌ కోళ్ల వెంకటేశ్వరరావు, సీతారామయ్య, లోథా ఆనందరావు, డీవీ నాగేశ్వరరావు, వెంకటరమణ పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న జోనల్‌ కమిషనర్‌ అపూర్వ చౌహాన్‌ డీసీ కృష్ణయ్య

**ఓల్డ్‌బోయిన్‌పల్లి:** హస్మత్‌పేట బోయిన్‌ చెరువులో గుర్రపు డెక్క పనులతో పాటు వినాయక నిమజ్జనం కోసం చేస్తున్న ఏర్పాట్లను జీహెచ్‌ఎంసీ జోనల్‌ కమిషనర్‌ అపూర్వ చౌహాన్‌ డీసీ కృష్ణయ్య అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రపు డెక్క తొలగింపు త్వరగా పూర్తి చేయాలన్నారు. నిమజ్జనం కోసం కట్టకిరువైపులా భారీ క్రేన్లు, విద్యుత్‌ దీపాలు, మొబైల్‌ టాయిలెట్స్‌ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రోజువారీగా వినాయకుల నిమజ్జనాల వివరాలు నోట్‌ చేసుకోవాలన్నారు. కట్ట పైన ట్రాఫిక్‌ ఏర్పడకుండా వినాయకులను వరస క్రమంలో నిమజ్జనం చేసి పంపించాలని సూచించారు. కొలన్‌లో 5 ఫీట్ల లోపు విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు రెండు క్రేన్లను ఏర్పాట్లు చేశామని, ఆపై ఎత్తున్న విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేసేందుకు ప్రస్తుతం భారీ క్రేన్‌ ఉందని, మరో క్రేన్‌ త్వరలో అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. నిరంతరం విద్యుత్‌ కోసం జనరేటర్లను కూడా అందుబాటులో ఉంచామని చెప్పారు. ప్రజలు కోసం హెల్త్‌ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్‌ మనోహర్‌, ఎంటమాలజీ సూపర్‌వైజర్‌ స్వామి, జవాన్లు బుజ్జి, అరుణ, శ్రీకాంత్‌, చైతన్య, శ్రీనివాస్‌గౌడ్‌, నవీన్‌, శ్రీను ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



పాల్గొన్న జీహెచ్‌ఎంసీ ఆయా విభాగాల సిబ్బంది

## బీసీ కమిషన్‌ చైర్మన్‌కు సన్మానం



బీసీ కమిషన్‌ చైర్మన్‌ను సన్మానించిన మాజీ కౌన్సిలర్‌

**మోతీనగర్‌:** తెలంగాణ బీసీ కమిషన్‌ చైర్మన్‌గా నియమితులైన టీపీసీసీ సీనియర్‌ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్‌ను అవంతినగర్‌లోని ఆయన నివాసంలో అవంతినగర తోట మాజీ కౌన్సిలర్‌ సీఎస్‌ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అవంతినగర్‌ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ స్వామి, నాయకులు గోపిశెట్టి రాఘవేందర్‌, నరసింహ, బాల్‌ రంగప్ప, భీం లింగప్ప, రాజ్‌కుమార్‌ గౌడ్‌, చక్రపాణి, వజ్రం, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఫ్లోరింగ్‌ పనులు ప్రారంభం



ఫ్లోరింగ్‌ పనులు ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**ఆల్విన్‌కాలనీ:** రుషి పంచమి సందర్భంగా కూకట్‌పల్లి వివేకానందనగర్‌ డివిజన్‌ పరిధిలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో ఫ్లోరింగ్‌ పనులను ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్‌, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

## పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ



టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దినేశ్‌ కుమార్‌



శుభాకాంక్షలు తెలియజేస్తున్న పీసీసీ కార్యదర్శి యాదగిరి



శుభాకాంక్షలు తెలిపిన రమేశ్‌, వెంకటేశ్వరరావు

**కేపీహెచ్‌బీకాలనీ/కూకట్‌పల్లి:** మేడ్చల్‌ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌ రెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్‌ నేతృత్వంలో మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేశ్‌ కుమార్‌ నూతన పీసీసీ అధ్యక్షుడి బొమ్మ మహేశ్‌ గౌడ్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కేపీహెచ్‌బీ డివిజన్‌ కంటెస్టెడ్‌ కార్పొరేటర్‌ గంధం రాజు, పృథ్వీ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కూడా శుభాకాంక్షలు తెలిపారు.

**ఓల్డ్‌ బోయిన్‌పల్లి:** పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ పీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆవోపా మేడ్చల్‌ జిల్లా అధ్యక్షుడిగా పెండ్యాల నాగరాజు




నియామకమైన పెండ్యాల నాగరాజు, తదితరులు

**కూకట్‌పల్లి:** కూకట్‌పల్లిలో ఆదివారం ఆవోపా సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్‌ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి దీనబంధు కాలనీకి చెందిన మేడ్చల్‌ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నాగరాజును మేడ్చల్‌ జిలా సభ్యుల ఆమోదంతో మేడ్చల్‌ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం శంకర్‌ మాట్లాడుతూ జిల్లా కమిటీ రెండేళ్ల కాల పరిమితి పూర్తయిన సందర్భంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఇంతకుముందు జిల్లా అధ్యక్షుడిగా పని చేసిన కట్ట రవికుమార్‌ను రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్‌ సెక్రటరీగా తీసుకోవడంతో పాటు మేడ్చల్‌ జిల్లా సలహాదారుగా నియమిస్తూ అదనపు బాధ్యతలు అప్పగించామన్నారు. అనంతరం నాగరాజు, రవికుమార్‌ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రఘువంశీ, గురు ప్రసాద్‌, సతీశ్‌, సురేశ్‌, పవన్‌, సాయి, రాఘవేంద్ర, ప్రవీణ్‌, నవీన్‌, శ్రావణ్‌, వెంకటేశ్‌, నీల సంతోష్‌, సాయి ప్రసాద్‌, ఎల్లకొండ జయకుమార్‌ గుప్తా పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి

**కూకట్‌పల్లి:** ఈనెల 9న (నేడు) కూకట్‌పల్లి జోనల్‌ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జెడ్‌సీ కార్యాలయ అధికారులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుందని జోన్‌ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా విచ్చేసి పరిష్కరించుకోవాలని సూచించారు.

## పరామర్శ



పరామర్శించిన బండి రమేశ్‌, తదితరులు

**కూకట్‌పల్లి:** బాలానగర్‌లోని సంజీవ కాలనీలో ఇటీవల దాయాదుల చేతిలో హత్యకు గురైన కాంగ్రెస్‌ పార్టీకి చెందిన సావిత్రి ఆమె తనయుడు ముఖేందర్‌ కుటుంబ సభ్యులను కూకట్‌పల్లి కాంగ్రెస్‌ ఇన్‌చార్జి బండి రమేశ్‌ స్థానిక నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. కార్యక్రమంలో పుష్పరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, సయ్యద్‌ బాబు, అస్లాం, అరుణ్‌ తదితరులు ఉన్నారు.


## కూల్చివేతలు..ఉద్రిక్తత



హైడ్రా ఆధ్వర్యంలో సున్నం చెరువు ప్రాంతంలో కూల్చివేసిన ఐదు అంతస్తుల భవనం

**మోతీనగర్‌:** హైడ్రా సిబ్బంది ఆదివారం ఉదయమే సున్నం చెరువు ఎఫ్‌టీఎల్‌ బఫర్‌ జోన్‌లో ఉన్న షెడ్లు, అక్రమ నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు. ఎఫ్‌టీఎల్‌ బఫర్‌ జోన్‌లో కూకట్‌పల్లి మండలం అల్లాపూర్‌ డివిజన్‌ సున్నం చెరువులో అక్రమంగా నిర్మించిన షెడ్లు, భవనాలను భారీ పోలీసు బలగాల మధ్య కూల్చివేశారు. ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కూల్చడం ఏంటని పలువురు బాధితులు ప్రశ్నించారు. అయినా 15 షెడ్లు, 20కి పైగా గుడిసెలు, మూడు బహుళ అంతస్తులను తొలగించారు. తాము ఇండ్లు కట్టుకొని కొన్నేళ్లుగా నివసిస్తున్నామని చిన్న, చిన్న షెడ్లు నిర్మించుకొని చిరువ్యాపారాలు చేసుకుంటున్నామని ఉన్న ఫలంగా కూల్చివేస్తే తాము ఎక్కడికి పోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేతలు చేపడుతున్న సమయంలో ఓ వాటర్‌ ప్లాంట్‌ నిర్మాణదారుడు పెట్రోల్‌ పోసుకొని ఆత్మహత్యకు యత్నించడంతో పోలీసులు అప్రమత్తమై వెంటనే అతనిపై నీళ్లు పోశారు. సున్నం చెరువు రెండు నియోజకవర్గాల మధ్య ఉండడంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సున్నం చెరువు సమీపంలో నివసిస్తున్న నివాసితులు సైతం ఆందోళన చెందారు.

### సమాచారం లేకుండానే కూల్చివేశారు..



ఎలాంటి సమాచారం లేకుండా షెడ్లను కూల్చివేయడంతో విలువైన సామగ్రి ఎందుకు పనికి రాకుండాపోయింది. కనీసం సామన్లు తీసుకునేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా షెడ్లు కూల్చివేయడంతో మేం ఉపాధి కోల్పోయినం. నేను, నా కుటుంబం రోడ్డుపై పడింది. ముందస్తు సమాచారం ఇస్తే తామే స్వయంగా షెడ్లను కూల్చివేసుకునేవాళ్లం.

–కిశోర్‌, బాధితుడు